News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :293 | ఖమ్మం | మంగళవారం, నవంబర్ 24, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

ఘాట్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



- గోదావరి పుష్కరాల అభివృద్ధికి రూ.1,115 కోట్లు!
- 77 ప్రాంతాల్లో ఘనంగా పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సన్నాహాలు
- 8 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా
- బాసర, భద్రాచలం, కాళేశ్వరం ఆలయాలకు ప్రత్యేక నిధులు

హైదరాబాద్

2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేపడుతోంది. పుష్కరాల సందర్భంగా శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1,115 కోట్లు కేటాయించినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలోని 77 - మిగతా3లో



నేపాల్ అభివృద్ధికి రూ.24 వేల కోట్ల సాయం

- వరద బాధితుల పునరావాసానికి భారత్ ఆర్థిక చేయూత..
- రైలు, రోడ్డు కనెక్టివిటీపై కీలక ఒప్పందాలు
- ప్రధాని మోదీతో నేపాల్ ప్రధాని బాలేంద్ర షా భేటీ..
- ఎనిమిది అవగాహన ఒప్పందాలపై సంతకాలు

తెలంగాణ సంస్కృతికి పెద్దపీట

- ఫేసియల్ రికగ్నిషన్‌తో గ్లోబల్ సమ్మిట్‌కు ప్రవేశం!
- ప్రతినిధులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సాంకేతిక ఏర్పాట్లు
- డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో సదస్సు
- 1,500 మంది సీఈఓలు, ఎండీలు, పెట్టుబడిదారుల రాకకు సన్నాహాలు



హైదరాబాద్:

తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధికి వేదికగా నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతినిధులకు సులభంగా ప్రవేశం కల్పించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీని వినియోగించాలని సూచించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలు ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎయిర్ షోతో పాటు ఇతర కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు - మిగతా3లో

బాహుబలి'లా అధికారాన్ని చెలాయించొద్దు!



- న్యాయమూర్తి తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం
- న్యాయాధికార పరిధి తెలుసుకుని వ్యవహరించాలి..
- జాతీయ న్యాయ అకాడమీలో శిక్షణ పొందాలని సూచన
- న్యాయమూర్తి తీరుపై ధర్మాసనం అసహనం

ఆదాయం లేకపోవడమే పేదరికం కాదు

- ఇల్లు, తాగునీరు, వైద్యం వంటి కనీస అవసరాలు అందకపోయినా పేదరికమే
- పదేళ్లలో భారత్‌లో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- పేదరికాన్ని కేవలం ఆదాయంతోనే అంచనా వేయలేం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్





యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్ బారిన పడితే కుటుంబాల కలలు ఛిద్రమవుతాయి
- వ్యసనాల నుంచి బయటపడి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి..
- గురు నానక్ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ పిలుపు
- త్యాగాలకు ప్రతీక సిక్కు సంప్రదాయం

ఏపీ ప్రాజెక్టులను చట్టబద్ధంగా

అడ్డుకునేందుకు చర్యలు

- మామా, అల్లుడు కలిసి తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనం రాశారు!
- కేసీఆర్, హరీశ్‌రావుపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- 299 టీఎంసీలకు అంగీకరించి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని ఆరోపణ
- పల్నాడు వాటర్ గ్రిడ్‌పై కేంద్రానికి ఫిర్యాదు చేశామని వెల్లడి



హైదరాబాద్

కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. పల్నాడు వాటర్ గ్రిడ్ అంశాన్ని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులకు సమాధి కట్టి, మరణశాసనం రాసింది మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావేనని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల ఆరోపణలను ఆధారాలతో తిప్పికొడతామని - మిగతా3లో



రేవంత్‌రెడ్డి.. రాహుల్‌గాంధీకి ఏటీఎంలా పనిచేస్తున్నారు!

- తెలంగాణలో అవినీతి పాలన సాగుతోందంటూ నితిన్ నబీన్ విమర్శలు
- ఎస్ఐఆర్‌పై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపణ
- కరీంనగర్‌లో బండి సంజయ్ ఆధ్వర్యంలో బీజేపీ మహా పాదయాత్ర

కరీంనగర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఏటీఎంలా పనిచేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. రాహుల్‌గాంధీ విదేశాలకు వెళ్లి దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో ఉందంటూ విదేశాల్లో వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. దేశాభివృద్ధి కంటే తన కుటుంబ అభివృద్ధిపైనే రాహుల్‌కు ఆసక్తి ఉందని విమర్శించారు. - మిగతా3లో

డిజిటల్ మోసాల కట్టడికి ఆర్‌బీఐ కీలక ప్రతిపాదన..

సైబర్ మోసాల కట్టడికి స్టాప్ స్విచ్ ఫీచర్‌ను ప్రతిపాదించిన ఆర్‌బీఐ

ఖాతా నుంచి డబ్బులు బయటకు వెళ్లకుండా తక్షణమే నిలిపివేసే అవకాశం

పెద్ద లావాదేవీల ధ్రువీకరణకు నమ్మకమైన వ్యక్తిని ఎంపిక చేసుకునే వెసులుబాటు

బ్యాంకు వైపు లోపాలు లేదా భద్రతా వైఫల్యాలు ఉంటే బ్యాంకులదే బాధ్యత

ఈ కొత్త మార్గదర్శకాలు 2027 జులై 1 నుంచి పూర్తిస్థాయిలో అమలు



తెలంగాణ సంస్కృతికి పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

వీక్షించే అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్ల పురోగతిపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలో మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. సుమారు 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో భారీ బహుళరంగ ఎక్స్‌పోను నిర్వహించనున్నట్లు అధికారులు వివరించారు. సమ్మిట్ వేదిక, హాళ్లు, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, కార్యక్రమాల నిర్వహణపై సీఎం ఆరా తీశారు. రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, స్టార్టప్ పెవిలియన్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, తెలంగాణ పెవిలియన్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పో, క్లైమేట్ కాంక్లేవ్‌ల నిర్వహణపై పలు సూచనలు చేశారు.

ప్రవేశాలకు ఫేషియల్ రికగ్నిషన్

సమ్మిట్‌కు వివిధ రంగాలకు చెందిన వెయ్యికి పైగా కంపెనీలు హాజరుకానున్న నేపథ్యంలో ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఆహ్వానితులు నిర్దిష్ట ప్రాంతాల్లోకి ప్రవేశించే సమయంలో ఫేషియల్ రికగ్నిషన్ సాంకేతికతను ఉపయోగించాలని ఆదేశించారు. ఆహ్వానాల జారీ విషయంలో జాగ్రత్తలు పాటించాలని, విధుల్లో ఉండే అధికారులు ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సమ్మిట్ ప్రాంగణంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

తెలంగాణ సంస్కృతికి పెద్దపీట

తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కాకతీయుల శిల్పకళ, సమ్మక్క--సారలమ్మ ఆలయ తోరణాల సమూనాలు, సోమశిల ఆలయం, నిర్మల్ పెయింటింగ్స్, భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తులు, చేనేత వస్త్రాలను ప్రదర్శించాలని సీఎం సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, గాంధీ సరోవర్ ప్రాజెక్టు వంటి భవిష్యత్ ప్రణాళికలను కూడా ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమైన అంతర్జాతీయ ప్రతినిధులకు ఆహ్వానాలు పంపే బాధ్యతను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబులకు అప్పగించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని తెలిపారు.

30 ఫుడ్ స్టాల్స్.. ప్రత్యేక ప్రదర్శనలు

సమ్మిట్‌లో 30 ఫుడ్ స్టాల్స్‌తో పాటు చేనేత వస్త్రాల



ప్రదర్శనకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. డిసెంబర్ 7న ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే సందర్భంగా రక్షా ఎక్స్‌పోలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ట్రైబల్ సమ్మిట్‌లో భారతదేశంతో పాటు వివిధ దేశాలకు చెందిన గిరిజన బృందాలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నాయి.

క్లైమేట్ కాంక్లేవ్‌లో నిపుణుల ప్రసంగాలు

క్లైమేట్ కాంక్లేవ్‌లో సద్గురు జగ్గీ వాసుదేవ్, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, అంతర్జాతీయ నిపుణులు ప్రసంగించనున్నారు. ఇక్రిశాట్ వంటి సంస్థల శాస్త్రవేత్తలు, స్టార్టప్‌లు, స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వాములను చేయనున్నారు. గ్రీన్ ఎకానమీకి సంబంధించిన పెట్టుబడులపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో యూకే, యూరోపియన్ పెవిలియన్లతో పాటు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల ప్రదర్శనలు ఉండనున్నాయి. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఐఐటీ హైదరాబాద్, నల్సార్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సహా తెలంగాణలోని ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులు అంతర్జాతీయ అతిథులతో చర్చించేలా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు.

ఇండియా జాయ్‌లో 150 యానిమేషన్ కంపెనీలు

ఇండియా జాయ్ కాంక్లేవ్‌లో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాలకు చెందిన సుమారు 150 కంపెనీలు పాల్గొననున్నాయి. అడోబ్, సోనీ, ఉబిసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలు తమ ఉత్పత్తులు, సాంకేతికతలను ప్రదర్శించనున్నాయి. డిసెంబర్ 7న 'స్కూల్స్ ఆఫ్ ది ఫ్యూచర్' అంశంపై అంతర్జాతీయ విద్యావేత్తలు, నిపుణులతో జరిగే చర్చలో సీఎం పాల్గొంటారు. డిసెంబర్ 8న విద్యాసంస్థల్లో సంస్కరణలపై జరిగే చర్చలోనూ పాల్గొననున్నారు.

డిసెంబర్ 10 నుంచి ప్రజలకు అవకాశం

ప్రపంచవ్యాప్తంగా సుమారు 1,500 మంది కంపెనీల సీఈఓలు, ఎండీలు, పెట్టుబడిదారులు, వివిధ దేశాల రాయబారులు సమ్మిట్‌కు వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 1,500 మంది పారిశ్రామిక రంగ ప్రతినిధులు కూడా హాజరుకానున్నారు. సాధారణ పౌరులు, ఔత్సాహికులు ప్రదర్శనలను సందర్శించేందుకు డిసెంబర్ 10 నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేశ్ రంజన్, నవీన్ మిత్తల్, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఘాట్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

-మొదటిపేజీ తరువాయి

ప్రాంతాల్లో పుష్కర ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈసారి 8 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. పుష్కరాలకు ప్రత్యేక లోగో, ట్యాగ్‌లైన్ రూపకల్పనపై మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జూన్ 26 నుంచి జులై 7 వరకు పుష్కరాలు

2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలు నిర్వహించనున్నట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బాసర, ధర్మపురి, మంథని, కాళేశ్వరం, భద్రాచలం ప్రధాన పుష్కర కేంద్రాలుగా ఉండనున్నాయని చెప్పారు. 2015 పుష్కరాలకు సుమారు 5.8 కోట్ల మంది భక్తులు హాజరయ్యారని, ఈసారి ఆ సంఖ్య 8 కోట్లు దాటుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ముందస్తు ప్రణాళికతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న నాలుగు కిలోమీటర్ల ఘాట్లకు అదనంగా మరో మూడు కిలోమీటర్ల మేర కొత్త ఘాట్లు నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతో మొత్తం ఏడు కిలోమీటర్ల మేర ఘాట్లను అభివృద్ధి చేయనున్నారు. ఘాట్ల నిర్మాణం, దేవాలయాల పునరుద్ధరణ, రహదారుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, భద్రత, వైద్య సదుపాయాల కల్పనకు నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు.

ప్రధాన ఆలయాలకు భారీగా నిధులు

పుష్కరాల నేపథ్యంలో ప్రధాన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. బాసర ఆలయానికి రూ.324 కోట్లు, భద్రాచలం ఆలయానికి రూ.276 కోట్లు, కాళేశ్వరం ఆలయానికి రూ.198 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆలయాల పునరుద్ధరణతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.

లోగో, ట్యాగ్‌లైన్ పోటీలు

గోదావరి పుష్కరాలు--2027కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా లోగో, ట్యాగ్‌లైన్ రూపకల్పన పోటీ నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పోటీల్లో వ్యక్తిగతంగా లేదా ముగ్గురు సభ్యుల బృందంగా పాల్గొనవచ్చని వెల్లడించారు. విజేతలకు నగదు బహుమతులు అందించనున్నారు.

- ప్రథమ బహుమతి: రూ.1 లక్ష
- ద్వితీయ బహుమతి: రూ.50 వేలు
- తృతీయ బహుమతి: రూ.25 వేలు
- టాప్ 100 ఎంట్రీలకు ప్రశంసాపత్రాలు

నవంబర్ 30 చివరి గడువు

లోగో, ట్యాగ్‌లైన్ రూపకల్పనలో విద్యార్థులు, ప్రజలను భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. పోటీలో పాల్గొనదలచిన వారు 2026 నవంబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు తమ ఎంట్రీలను సమర్పించాలని మంత్రి సూచించారు. గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు దేశవ్యాప్తంగా తరలివచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

రేవంత్‌రెడ్డి.. రాహుల్‌గాంధీకి ఏటీఎంలా పనిచేస్తున్నారు!

-మొదటిపేజీ తరువాయి



కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్రలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్, విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

ఎస్ఐఆర్‌పై విపక్షాల రాద్ధాంతం

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఇండియా కూటమి అనవసర రాద్ధాంతం చేస్తోందని నితిన్ నబీన్ ఆరోపించారు. ఎస్ఐఆర్‌పై బీజేపీ వివరణకు ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని అన్నారు. రాహుల్‌గాంధీ తరచూ ఓట్ల చోరీ అంటూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని రాహుల్‌గాంధీ జేబులో పెట్టుకుంటే, తాము హృదయంలో పెట్టుకుని గౌరవిస్తామని వ్యాఖ్యానించారు. దేశంలో 13 కోట్ల ఓట్లు చోరీ అయ్యాయని రాహుల్ అంటున్నారని, మరణించిన వారి పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగాలా? అని ప్రశ్నించారు. వలస వెళ్లిన వారికి రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉండాలా? అని నిలదీశారు. చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించేందుకు రాజ్యాంగం అనుమతించదని పేర్కొన్నారు.

తెలంగాణలో మరో అవినీతి పాలన

గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఒక అవినీతి పాలనకు ముగింపు పలికారని, ప్రస్తుతం అంతకుమించిన అవినీతి పాలన కొనసాగుతోందని నితిన్ నబీన్ విమర్శించారు. ప్రధాని మోదీ త్వరలోనే పదవి నుంచి దిగిపోతారని కొందరు వ్యాఖ్యానిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లోనూ బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మరోసారి ఎర్రకోటపై కాషాయ జెండా ఎగురుతుందని అన్నారు. మోదీ కంటే ముందు ఏ ప్రధానీ సైనికులతో కలిసి దీపావళి జరుపుకోలేదని పేర్కొన్నారు. విదేశీ టూల్‌కిట్ ద్వారా దేశ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావును కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదని, ఆయనకు సముచిత గౌరవం కల్పించిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ హామీలపై బండి సంజయ్ ప్రశ్నలు

తెలంగాణలో బీజేపీ లేదని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని, వారు ఒక్కసారి కరీంనగర్‌కు వచ్చి చూడాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్‌కు 90 సీట్లు వస్తాయని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావిస్తూ.. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన హామీని నెరవేర్చనందుకా? పింఛన్లను రూ.4 వేలకు పెంచనందుకా? అని ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రెండు సార్లు బీఆర్ఎస్‌కు, ఒకసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చామని, ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

తెలంగాణలో రామరాజ్యం రావాలి

కరీంనగర్ గడ్డపై బీజేపీ కార్యకర్తలు జైశ్రీరామ్ నినాదాలతో ఉత్సాహం నింపుతున్నారని బండి సంజయ్ అన్నారు. నితిన్ నబీన్ నాయకత్వంలో బీజేపీ కొత్త పంథాలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని, రామరాజ్యం, మోదీ రాజ్యం రావాలని ఆకాంక్షించారు. తమలో దేశభక్తి నిండుగా ఉందని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో మరణించిన వారి ఓట్లను తొలగించాలా? వద్దా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ప్రారంభమయ్యే వరకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఓటు కూడా తొలగించలేదని పేర్కొన్నారు. ఈ దేశానికి ప్రధానిని ప్రజలే నిర్ణయించాలని అన్నారు. డ్రగ్స్ కారణంగా యువత ప్రాణాలు కోల్పోతుండటంపై ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు.

దేశవ్యాప్తంగా 40 మహా ర్యాలీలు

కరీంనగర్‌లోని వైశ్యభవన్ నుంచి టవర్ సర్కిల్, శాస్త్రి రోడ్డు మీదుగా కమాన్ రోడ్డు వరకు మహా పాదయాత్ర సాగింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టి, ప్రజలకు వాస్తవాలు వివరించడమే లక్ష్యంగా ఈ యాత్ర నిర్వహించినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. 'ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం--అరాచకాన్ని అంతం చేద్దాం' అనే నినాదంతో దేశవ్యాప్తంగా 40 ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు పార్టీ నేతలు వెల్లడించారు. ఇందులో భాగంగా కరీంనగర్‌లో ఈ మహా పాదయాత్ర చేపట్టారు. తెలంగాణ బీజేపీ ఇన్‌ఛార్జి సునీల్ బన్సల్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏపీ ప్రాజెక్టులను చట్టబద్ధంగా అడ్డుకునేందుకు చర్యలు

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. ఏపీ ప్రాజెక్టులను చట్టబద్ధంగా అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కృష్ణా జలాల వివాదానికి సంబంధించి గతంలో జరిగిన ఒప్పందాలు, నిర్ణయాలపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు.

కేంద్రానికి ఫిర్యాదు చేశాం

పల్నాడు వాటర్ గ్రిడ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోలేదని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే 2022లో అప్పటి ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాజెక్టును ప్రారంభించారని గుర్తుచేశారు. జల్‌జీవన్ మిషన్ కింద పల్నాడు వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు 2022 ఫిబ్రవరిలో రూ.1,200 కోట్ల అంచనా వ్యయంతో జీవో జారీ చేశారని తెలిపారు. 2024లోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని అప్పటి ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం సహకరిస్తున్నప్పటికీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా పల్నాడు వాటర్ గ్రిడ్ అంశంపై కేంద్రానికి ఫిర్యాదు చేశారని వివరించారు.

కేసీఆర్ సంతకంతోనే సమస్యలు

కృష్ణా జలాల వాటాల విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే తెలంగాణకు నష్టం కలిగించాయని సీఎం ఆరోపించారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో పరివాహక ప్రాంతం ఆధారంగా తెలంగాణకు 575 టీఎంసీలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. 2015 జూన్ 26న కేంద్ర జల్‌శక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన కేఆర్ఎంబీ సమావేశంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను ప్రస్తావించారు. ఆ సమావేశంలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల కేటాయింపులకు అంగీకారం తెలిపారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 2020 జనవరి 29న కూడా ఏపీకి 512



టీఎంసీల కేటాయింపులు కొనసాగేలా నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. కేసీఆర్ సంతకాల వల్లే ఏపీ ప్రాజెక్టులకు మార్గం సుగమమైందని, ప్రస్తుతం తెలంగాణ ఎదుర్కొంటున్న సమస్యలకు గత ప్రభుత్వ నిర్ణయాలే కారణమని అన్నారు.

మీరే బడ్జెట్‌కు ఆమోదం చెప్పారు

పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను రేవంత్‌రెడ్డి తప్పుబట్టారు. 2005 సెప్టెంబర్‌లో జీవో 170 జారీ అయ్యే సమయానికి తాను మంత్రిగా లేనని హరీశ్‌రావు చెబుతున్నారని ప్రస్తావించారు. అయితే, అంతకుముందు 2005 మార్చిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనే పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు నిధులు కేటాయించారని సీఎం పేర్కొన్నారు. కేబినెట్ ఆమోదం తర్వాతే బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని, అప్పట్లో హరీశ్‌రావుతో పాటు ఐదుగురు టీఆర్ఎస్ నేతలు మంత్రులుగా ఉన్నారని గుర్తుచేశారు. అలాంటప్పుడు బడ్జెట్‌కు మీరే ఆమోదం తెలిపినట్లుకాదా? అని ప్రశ్నించారు.

ప్రాజెక్టులకు నిధుల ఖర్చుపై ప్రశ్నలు

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులపై కేవలం రూ.11,255 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం మూడేళ్లలోనే రూ.6,767 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. భూ నిర్వాసితుల కోసం గత ప్రభుత్వం రూ.3,315 కోట్లు మాత్రమే వెచ్చించిందని విమర్శించారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలంటే భూసేకరణ, పునరావాసం కీలకమని పేర్కొన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు అమలు చేయకుండా గ్రామాలను ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. మరో రూ.10 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే పలు ప్రాజెక్టులు పూర్తయ్యేవని, ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వల్లే ఏపీ నీటిని తరలించుకుపోతోందని ఆరోపించారు.

299 టీఎంసీలకు ఎందుకు ఒప్పుకున్నారు?

హరీశ్‌రావుకు రాజకీయ గురువు కేసీఆర్ కాదని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డేనని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వార్డు సభ్యుడిగా కూడా లేని హరీశ్‌రావును వైఎస్ మంత్రిని చేశారని, అందుకు ప్రతిఫలంగా పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో సహకరించారని ఆరోపించారు. 2005లో హరీశ్‌రావు మంత్రి అయిన సమయంలో హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీల నీటిని తరలించేందుకు అనుమతి ఇచ్చారని సీఎం పేర్కొన్నారు. వైఎస్ హయాంలో నీటి తరలింపు జరుగుతున్నప్పుడు హరీశ్‌రావు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఎవరి హయాంలో ప్రారంభమైందని ప్రశ్నించారు.

ప్రధానిని రెండుసార్లు కలిశాం

తెలంగాణ ప్రయోజనాల కోసం ఇరిగేషన్ ప్రాజెక్టుల అంశంపై ప్రధానమంత్రిని రెండుసార్లు కలిశామని రేవంత్‌రెడ్డి తెలిపారు. తాత్కాలికంగానైనా 299 టీఎంసీలకు ఎందుకు అంగీకరించారని కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఆ నిర్ణయం తీసుకోవడానికి ఆయనపై ఎలాంటి ఒత్తిళ్లు వచ్చాయని నిలదీశారు. తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తే రాష్ట్ర నీటి ప్రయోజనాల కోసం ఏం చేశారని కేసీఆర్‌ను ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతిని గుర్తించిన ప్రజలే ఆయనను అధికారానికి దూరం చేశారని విమర్శించారు.

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 రుణంపై నాకు తెలియదు

న్యూఢిల్లీ: హైదరాబాద్ మెట్రో రెండో దశకు సంబంధించిన ఆర్థిక సహకారం తన పరిధిలోకి రాదని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. మెట్రో ఫేజ్-2కు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) రుణం ఇస్తానన్న విషయంపై తనకు తెలియదని పేర్కొన్నారు. గతంలో ఈ రుణం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు తనను కలిసి విజ్ఞప్తి చేయడం, చర్చలు సానుకూలంగా సాగాయని సీఎం ప్రకటించడం నేపథ్యంలో కేంద్ర మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఐఆర్ఎఫ్‌సీ రుణంపై తెలియదన్న మంత్రి

హైదరాబాద్ మెట్రో రెండో దశకు నిధులు, రుణాల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో పలుమార్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిశారు. ఫేజ్-2కు అనుమతులు మంజూరు చేయడంతో పాటు ఆర్థిక సహకారం అందించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అయితే తాజాగా మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా హైదరాబాద్ మెట్రో, ఐఆర్ఎఫ్‌సీ ఆర్థిక సహకారానికి సంబంధించిన వివరాలు తనకు తెలియవని అశ్వినీ వైష్ణవ్ చెప్పడం చర్చనీయాంశమైంది.

సానుకూల చర్చలు జరిగాయని సీఎం పోస్ట్

జూన్ 22న ఢిల్లీలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌లతో సమావేశమైన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. హైదరాబాద్ మెట్రోకు ఐఆర్ఎఫ్‌సీ నుంచి రుణం పొందే అంశంపై రైల్వే శాఖ మంత్రితో చర్చలు సానుకూలంగా జరిగాయని వెల్లడించారు. మెట్రో అంశం రైల్వే శాఖ పరిధిలోకి రాదని, ఈ విషయంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో మాట్లాడతానని అశ్వినీ వైష్ణవ్ హామీ ఇచ్చినట్లు అప్పట్లో సీఎం తెలిపారు. వెంటనే ఖట్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారని, మరుసటి రోజు పట్టణాభివృద్ధి శాఖ మంత్రితోనూ భేటీ అయ్యామని వివరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

వచ్చే ఏడాది బుల్లెట్ రైలు ట్రయల్ రన్

మరోవైపు దేశంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టు పురోగతిపై అశ్వినీ వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. వచ్చే ఏడాది మే నెలలో బుల్లెట్ రైలు ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమారు 50 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్, విద్యుదీకరణ పనులు పూర్తికావస్తున్నాయని చెప్పారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో బుల్లెట్ రైలు కోచ్‌లు అందుబాటులోకి వస్తాయని, గంటకు 280 కిలోమీటర్ల వేగంతో రైలు ప్రయాణించనుందని పేర్కొన్నారు.

టికెట్ వ్యవస్థలో మార్పులు

రైల్వే టికెట్ల విధానంలోనూ మార్పులు తీసుకొచ్చినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. 1980ల నాటి టికెట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేశామని, దాదాపు 80 శాతం రైళ్ల టికెటింగ్ విధానంలో మార్పులు చేపట్టినట్లు వివరించారు.

ఖేలో ఇండియా క్రీడలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

ప్రజల్లో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌పై జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రజలకు క్రీడల ప్రాధాన్యతపై అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖేలో ఇండియా సెల్ఫీ పాయింట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, ప్రధాన కూడళ్లు, క్రీడా మైదానాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఖేలో ఇండియా క్రీడలకు సంబంధించిన ఫ్లెక్సీలు, కటౌట్లు, సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రచార కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఖేలో ఇండియా క్రీడా పోటీలను ప్రజలు ఆసక్తిగా తిలకించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలతో పాటు వివిధ క్రీడా పోటీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా నుంచి ప్రత్యేక క్రీడా బృందాన్ని పోటీలను తిలకించేందుకు పంపించేలా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. దీనివల్ల క్రీడాకారులకు ప్రోత్సాహం లభించడంతో పాటు యువతలో క్రీడల పట్ల ఆసక్తి, స్ఫూర్తి మరింత పెరుగుతుందన్నారు.క్రీడా పోటీలు ముగిసే డిసెంబర్ 21వ తేదీ వరకు ప్రతిరోజూ వివిధ ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. సంబంధిత క్రీడా పాఠశాలలు, డీబీడీ కాంప్లెక్స్ మైదానం, ఏటీడీపీ పాఠశాల హాళ్లలో అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, క్రీడల ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్తు, డీఆర్వో స్రవంతి, క్రీడా శాఖ అధికారులు దయానంద్, పార్థసారథి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మండల సమస్యలపై కలెక్టర్‌కు మూడు వినతిపత్రాలు



సికె.న్యూస్. నేరేడుగొండ నేరడిగొండ: మండల కేంద్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, ప్రభుత్వ కార్యాలయాల దుస్థితి, పశు వైద్యశాల నిర్మాణం, హైవే సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి కోరుతూ సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, బొంతుకుల శ్రీను జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో మూడు వేర్వేరు వినతిపత్రాలు సమర్పించారు.

మొదటి వినతిపత్రంలో నేరడిగొండ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ఐకేపీ కార్యాలయం, ఆధార్ నమోదు కేంద్రం, ఉపాధిహామీ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని పేర్కొన్నారు. వర్షం పడితే పైకప్పుల నుంచి నీరు కార్యాలయాల్లోకి వస్తూ పాత ఫైళ్లు, ప్రభుత్వ రికార్డులు తడిసిపోతున్నాయని తెలిపారు. కనీసం మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేక కార్యాలయాలకు వచ్చే మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఆధునిక సౌకర్యాలతో కూడిన సమీకృత ప్రభుత్వ కార్యాలయ సముదాయం నిర్మించాలని కోరారు.

రెండవ వినతిపత్రంలో నేరడిగొండ ప్రభుత్వ పశు వైద్యశాల భవనం తీవ్ర శిథిలావస్థకు చేరుకుందని, రైతులు, పశుపోషకులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతన పశు వైద్యశాల భవనం నిర్మించి, అవసరమైన వైద్య పరికరాలు, మందులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

మూడవ వినతిపత్రంలో నేరడిగొండ మీదుగా వెళ్లే జాతీయ రహదారి (చీనూ×) సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంటాల రోడ్డు నుంచి ధాబా హోటళ్ల వరకు హైవేకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మించాలని, గతంలో మంజూరైనట్లు వార్తలు వచ్చిన సర్వీస్ రోడ్ల ప్రస్తుత పరిస్థితిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. సర్వీస్ రోడ్ల నిర్మాణ సమయంలోనే పశువులు హైవేపైకి రాకుండా పటిష్టమైన బారికేడ్లు, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే హైవేకు ఇరువైపులా దెబ్బతిన్న డ్రైనేజీ వ్యవస్థకు మరమ్మతులు చేపట్టి, వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. రాత్రివేళల్లో హైవే దాటే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

భవిష్యత్తులో జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించే అవకాశం ఉంటే నేరడిగొండ గ్రామంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రత్యేక ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరు చేయించాలని కోరారు. గతంలో ఫ్లైఓవర్ నిర్మించకుండా గ్రామం మధ్యలో రహదారి నిర్మించడం వల్ల గ్రామం రెండు వైపులా విడిపోయి స్థానిక వ్యాపారాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, తిరిగి నేరడిగొండ వ్యాపార మార్కెట్ అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మూడు వినతిపత్రాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత శాఖల అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేయించి, నేరడిగొండ మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సాబ్లే సంతోష్ సింగ్, బొంతుకుల శ్రీను కోరారు.

మంత్రతంత్రాలు, పూజల పేరుతో డబ్బులు రెట్టింపు చేస్తామని నమ్మించి
ప్రజలను మోసం చేస్తున్న అంతరాష్ట్ర ముఠా గుట్టురట్టు

- ఐదుగురు నిందితులు అరెస్టు, ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు
- మాయమాటలతో అమాయక ప్రజల నుంచి లక్షలాది రూపాయలు వసూలు
- మోసాల ద్వారా సంపాదించిన డబ్బులతో జల్సాలు చేస్తూ, కారు కొనుగోలు, ఇంటి నిర్మాణం
- గతంలో నిందితుల కరీంనగర్ నిజామాబాద్ ఆసిఫాబాద్ కామారెడ్డి పెద్దపల్లి జిల్లాలలో మోసాలు.
- జిల్లావ్యాప్తంగా ఇచ్చోడ, ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాలలో నిందితులపై 8 కేసులు నమోదు.. రాష్ట్రవ్యాప్తంగా 24 మందిని మోసం చేసినట్లు వెల్లడి కేసుల నమోదు
- నిందితుల వద్ద నుండి రూ 3.74 లక్షల నగదు, మూడు కార్లు, 4 సెల్ ఫోన్స్ స్వాధీనం.
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్

మంత్రతంత్రాలు, పూజల పేరుతో అమాయక ప్రజలను నమ్మించి, వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్న ముఠాను ఇచ్చోడ పోలీసులు గుర్తించి ఐదుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని, సోమవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ కేసు వివరాలను వెల్లడించారు.

కేసు వివరాలు:

ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలోని చీ-44 సమీపంలో ు+ఔ=జీజ పాఠశాల వద్ద గల అండర్ బ్రిడ్జి పక్కన ఈ నెల 19వ తేదీ సాయంత్రం నిందితులు ఫిర్యాదుదారుడిని మంత్రతంత్రాలు, పూజల ద్వారా డబ్బులు రెట్టింపు చేసి ఇస్తామని నమ్మించి రూ.3 లక్షలు బలవంతంగా లాక్కొని మోసానికి పాల్పడ్డారు.ఫిర్యాదుదారుడు తోకల రాజు తన పరిచయస్తుడైన శ్రీపతి శంకర్‌తో కలిసి వారం రోజుల క్రితం పని నిమిత్తం ఆదిలాబాద్‌కు వచ్చిన సమయంలో ఆదిలాబాద్ బస్టాండ్ వద్ద మండలి నిందితులైన బక్కన్న, ఆత్రం పరశురాం, నౌగాడే శేకర్, మండలి శైలేష్ అనే నలుగురు వ్యక్తులు పరిచయమయ్యారు. తమకు మంత్రతంత్రాలు తెలుసునని, ఒక రూపాయి నోటును పూజల ద్వారా పది రూపాయలుగా మార్చగలమని నమ్మబలికారు. ఈ క్రమంలో శ్రీపతి శంకర్ ఫోన్ నంబర్ తీసుకున్నారు.అనంతరం ఈ నెల 19వ తేదీన బక్కన్న ఫోన్ చేసి, తాము వస్తున్నామని, మీ వద్ద ఎంత డబ్బు ఉన్నా తీసుకొని రావాలని సూచించాడు. అదే రోజు సాయంత్రం మరోసారి ఫోన్ చేసి ఇచ్చోడకు చేరుకున్నామని, చీ-44 పక్కన ు+ఔ=జీజ పాఠశాల వద్ద ఉన్న అండర్ బ్రిడ్జి దగ్గరకు రావాలని తెలిపాడు. దీంతో డబ్బులు రెట్టింపు అవుతాయనే ఆశతో ఫిర్యాదుదారుడు తోకల రాజు, శ్రీపతి శంకర్‌తో కలిసి రూ.3 లక్షల నగదుతో వారు సూచించిన ప్రదేశానికి వెళ్లారు. అక్కడ బక్కన్న, శేకర్ ఉండగా, శేకర్ డబ్బులు చూపించాలని అడిగాడు. ఫిర్యాదుదారుడు నగదు చూపిస్తున్న సమయంలో బక్కన్న, శేకర్ ఇద్దరూ కలిసి బలవంతంగా రూ.3 లక్షలు లాక్కొని, ఫిర్యాదుదారుడితో పాటు శ్రీపతి శంకర్‌పై దాడి చేశారు. అనంతరం మిగతా నిందితులతో కలిసి కారులో అక్కడి నుంచి పారిపోయారు. నిందితులు పారిపోతున్న సమయంలో ఫిర్యాదుదారుడు ఒక నిందితుడి ఫొటోను తన మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించాడు. మరుసటి రోజు బాధితులు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నిందితులు అనుసరించిన మోసాల పద్ధతి:

ఈ ముఠాలో ప్రధాన నిందితుడైన ఆత్రం పరశురాం గతంలో కూడా ఇదే తరహాలో మంత్రతంత్రాలు, పూజల పేరుతో ప్రజలను మోసం చేస్తూ డబ్బులు సంపాదించేవాడు. అమాయక ప్రజలకు తనకు మంత్రశక్తులు ఉన్నాయని, వారు ఇచ్చిన డబ్బులను పూజల ద్వారా రెండింతలు లేదా నాలుగు రెట్లు చేసి ఇస్తానని నమ్మించేవాడు.

ఈ క్రమంలో బక్కన్నతో పరిచయం ఏర్పడగా, ఇద్దరూ కలిసి ఇలాంటి మోసాలు చేయాలని పథకం రూపొందించుకున్నారు. అనంతరం బక్కన్న బంధువులైన శేకర్, శైలేష్‌లను కూడా తమ ముఠాలో చేర్చుకున్నారు. ఈ నలుగురు కలిసి అమాయక ప్రజలను గుర్తించి, వారికి అధిక మొత్తంలో డబ్బులు వస్తాయనే ఆశ చూపించి మోసాలకు పాల్పడేవారు. బాధితులను నమ్మించేందుకు ముందుగా పూజలు చేస్తామని చెప్పి, వారు తీసుకువచ్చిన నగదు బ్యాగులను తెల్ల కాగితాలు లేదా చిన్నపిల్లలు ఆడుకునే బొమ్మ నోట్లతో నింపిన బ్యాగులతో మార్చేవారు. అనంతరం ఐదు నుంచి పది రోజుల వరకు బ్యాగులు తెరవకూడదని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయేవారు. బాధితులు తిరిగి ప్రశ్నించినప్పుడు పూజ విఫలమైందని, మరోసారి పూజలు చేయాలని, మరింత డబ్బులు తీసుకురావాలని చెప్పి మళ్లీ మోసం చేసేవారు.

ఈ విధంగా మంచిర్యాల్, కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్, ఆసిఫాబాద్, కామారెడ్డి తదితర ప్రాంతాలకు చెందిన పలువురు వ్యక్తులను మోసం చేసినట్లు ప్రధాన నిందితుడు విచారణలో వెల్లడించాడు. బాధితుల నుంచి తీసుకున్న డబ్బులను నలుగురు సభ్యులు సమానంగా పంచుకొని, సొంత అవసరాలు, కారు ఈఎంఐలు, ఇంటి నిర్మాణం వంటి వాటికి వినియోగించినట్లు తెలిపాడు.

నిందితుల వివరాలు:

1. ఆత్రం పరశురాం (40) ం/శీ పైకు, గిన్నెర గ్రామం, ఇంద్రవెల్లి మండలం.
2. మండలి బక్కన్న (47) ం/శీ ఇంద్రయ్య, శాంతినగర్ కాలనీ, ఇంద్రవెల్లి గ్రామం మరియు మండలం.
3. నౌగడే శేఖర్ (39) ం/శీ యాదవ్, అర్జుగూడ కాలనీ, వాంకిడి గ్రామం మరియు మండలం, ఆసిఫాబాద్ జిల్లా.
4. మండలి శైలేష్ (27) ం/శీ వెంకటేష్, బస్టాండ్ ప్రాంతం, కెరమెరి గ్రామం మరియు మండలం, ఆసిఫాబాద్ జిల్లా.
5. షేక్ అలీం (36) ం/శీ షేక్ జమాల్, బజార్ మేలా కాలనీ, సిర్పూర్ (యు) గ్రామం మరియు మండలం, ఆసిఫాబాద్ జిల్లా.

నిందితులను ఈరోజు అరెస్టు అరెస్ట్ చేయడం జరిగిందని వీరి వద్ద నుండి రూ 3,74,000/- నగదు, మూడు కార్లు, 4 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. విచారణలో భాగంగా నిందితులపై ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 8 కేసులు నమోదైనట్లు వెల్లడైంది. ఇందులో ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులు (జతీ. చీశీ. 331, 333), ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కేసులు (జతీ. చీశీ. 212, 213, 215, 216, 217), ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదైనట్లు తెలిపారు.ఈ కేసుల్లో మొత్తం 10 మంది బాధితులు ఉన్నట్లు విచారణలో గుర్తించామని, రాష్ట్రవ్యాప్తంగా ఈ ముఠా చేతిలో మోసపోయిన వారు 24 మంది ఉన్నట్లు వెల్లడైందని తెలిపారు.

ఇచ్చోడ రూరల్ సీఐ సీహెచ్ రమేష్, గుడిహత్నూర్ ఎస్ఐ ఎల్. శ్రీకాంత్, ఇచ్చోడ ఎస్ఐ కె. విష్ణు ప్రకాష్ తదితరులు దర్యాప్తులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మంత్రతంత్రాలు, పూజల పేరుతో డబ్బులు రెట్టింపు చేస్తామని చెప్పే వ్యక్తులను నమ్మవద్దని, ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యాశకు పోయి కష్టపడి సంపాదించిన డబ్బులను కోల్పోవద్దని, ఎవరైనా ఇలాంటి మోసాలకు పాల్పడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపిఎస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై విష్ణు ప్రకాష్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేద లకు బీమాతో భరోసా... సర్పంచ్



పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ బీమా భరోసా కల్పించిందని కుమారి సర్పంచ్. అగ్గిమల్ల గోదావరి అన్నారు

సోమవారం కుట్టి గ్రామంలో భీమా పథకం వివరాలు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.పేద ప్రజలకు అండగా ఇందిరమ్మ ఐదు లక్షల బీమా పథకమని ప్రతి రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి ఈ బీమా వర్తిస్తుందని తమ వివరాలను అధికారులకు అందించి భీమా వర్తించేలా చూసుకోవాలని ఆధార్ కార్డు రేషన్ కార్డ్ వివరాలు అందజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ వసంత్ పంచాయతీ కార్యదర్శి దత్త హరి ఉపసర్పంచ్ ఆడేపు రవి కారోబార్ రాజు. ఆపరేటర్ ప్రేమ దాస్. గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు

బాధితుల ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలి

- సమస్యలు పరిష్కారమైనప్పడే పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంది
- పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహణ
- జిల్లా వ్యాప్తంగా 36 ఫిర్యాదులను నేరుగా స్వీకరించిన జిల్లా ఎస్పీ
- సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిష్కారానికి సూచనలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



సికె.న్యూస్..ఆదిలాబాద్:బాధితుల ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 36 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి నేరుగా విన్నవించారు. ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ బాధితుల సమస్యలను స్వయంగా విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం, విశ్వాసం మరింత పెరుగుతాయని తెలిపారు. ప్రజలు పోలీసుల ద్వారా పరిష్కరించదగిన సమస్యలపై నిర్భయంగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని లేదా నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 8712659973 వాట్సాప్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు లేని, గంజాయి మరియు మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను నిర్మించేందుకు యువత, ప్రజలు పోలీసులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, సిబ్బంది వాణిశ్రీ, వామన్, సునీల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రత్నపూర్ గ్రామస్తులకు త్వరలోనే
బీటీ రోడ్డుపై నడిపిస్తాలి

- గుట్టపైన ఉన్నా భగీరత నీరు మరియు బీటీ రోడ్డు మంజూరు చేసింది కేసీఆర్
- రత్నపూర్ రోడ్డు పరిశీలనలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్



సికె.న్యూస్. తలమడుగు తలమడుగు మండలంలోని మారుమూల గుట్టపైన గల గిరిజన గ్రామం రత్నపూర్ రోడ్డును సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గత 15 రోజుల నుంచి భగీరత నీరు రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే భగీరత అధికారులను మాట్లాడి రేపే నీరు అందేలా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్డు కాంట్రాక్టర్ కు మాట్లాడి రోడ్డు పనులు మొదలుపెట్టాలని సూచించారు.

ఆనాడు కేసీఆర్ గారు గుట్టపైన కూడా భగీరత నీటిని అందించి వారి సౌకర్యం కొరకు రూ. 4 కోట్లతో బీటీ రోడ్డు మంజూరు చేశారన్నారు. త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేసి గ్రామస్తులకు బీటీ రోడ్డుపై నడుపుతానని భరోసా కల్పించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్మలచెరువు ను నూతన సొసైటీగా ఏర్పాటు చేయాలి

లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్



గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు.మండల పరిధిలో ఉన్న సర్వార సహకార సంఘ పరిధిలో ఉన్న పాత సొసైటీ కల్మలచెరువును నూతన సొసైటీగా ఏర్పాటు చేయాలని గరిడేపల్లి లంబాడ హక్కుల పోరాట సమితి మండల మండల అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ అన్నారు ఈరోజురైతులతో మాట్లాడుతూ కల్మలచెరువు హెడ్ క్వార్టర్ గా చేసి ఆయా పరిధిలో ఉన్న కలమలచెరువు చౌవారిగూడెం శీతల తండా లుంబ తండా సోమ్లా తండా గంగానగర్ చంద్రయ్య గూడెం గారకుంట తండా పరెడ్డిగూడెం గానుగ బండ కొండాయగూడెం గ్రామాలను కలిపి కలమలచెరువు నూతన సొసైటీగా ఏర్పాటు చేయాలని వారు అన్నారు స్థానిక మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ ప్రాంత రైతుల గురించి ఆలోచించి రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే గతంలో ఉన్న కల్మలచెరువును పాత సొసైటీని నూతన సహకార సంఘం గా ఏర్పాటు చేయాలని రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు క్రాప్ లోన్లు డైరీ లోన్లు ఎల్టి లోన్లు అందే విధంగా నూతన సొసైటీని ఏర్పాటు చేయాలని వారు అన్నారు అన్ని గ్రామ పంచాయతీల నుండి గ్రామపంచాయతీ తీర్మానం చేసి అఖిలపక్ష నాయకులు అంతా కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం పెట్టి తక్షణమే కల్మలచెరువును నూతన సొసైటీగా ఏర్పాటు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు పులియ నాయక్ నీటి సంఘం మాజీ డైరెక్టర్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్రాం నాయక్ గ్రామ సామాజిక సేవాకర్త నరేందర్ నాయక్ చాంప్లా నాయక్ రాములు నాయక్ భగవాన్ నాయక్ కాలా నాయక్ తదితరులు పాల్గొన్నారు

ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం - పాలంపల్లిలో ఘనంగా,

- ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ,
- సర్పంచ్ ఆధ్వర్యంలో



సీ కే న్యూస్ చేగుంట / చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామిఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ బీమా పథకం ఘనంగా ప్రారంభమైంది.ప్రతి రేషన్ కార్డు ఉన్నపేద కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమ 500,000 లక్షలు ఈ పథకం ద్వారా భరోసా కల్పించడమే లక్ష్యమని నాయకులు తెలిపారు. కుటుంబ పెద్దకు ఏదైనా జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఆదుకునేందుకే ఈ పథకం అని వివరించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,డీలర్ కొండి మల్లేశం, సీఏ రోజా, గ్రామ పెద్దలు కొండి స్వామి, మెట్ నరేందర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు,

గండి చెరువు కట్ట ధ్వంసం..

- అక్కమ్మ చెరువుకు వెళ్లే కాలువను పూడ్చివేత
- అక్రమంగా మట్టిని నింపిన ఎక్స్కవేటర్ను రెవెన్యూ కార్యాలయానికి తరలింపు



జిన్నారం, నవంబర్ 23(సీ కే న్యూస్): జిన్నారం మున్సిపల్ కేంద్రం పరిధిలో చెరువు కట్టను ధ్వంసం చేస్తూ, అక్కమ్మ చెరువుకు వెళ్లే కాలువను పూడ్చివేసి ఆక్రమణకు యత్నించడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా జరుగుతున్న పనులను అడ్డుకుని, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు.గ్రామస్థుల ఫిర్యాదు మేరకు సోమవారం ఇరిగేషన్ ఏఈ అఖిల, ఇన్చార్జి ఎమ్మార్వో కరుణాకర్, ఆర్ఐ శ్రీనివాస్, జీపీఓ రఘు తదితర అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. గండి చెరువు కట్టను ధ్వంసం చేయడంతో పాటు, అక్కమ్మ చెరువుకు నీరు చేరే కాలువను సైతం మట్టితో పూడ్చివేస్తున్నట్లు గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

శివ పార్వతి కళ్యాణం ఉత్సవాలలో

చేగుంట ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రఫీ,



సీ కే న్యూస్ చేగుంట / చేగుంట మండలంలో ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామంలో, గ్రామ సర్పంచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ ప్రతి ఏటా కళ్యాణ మహోత్సవాలు, గ్రామ పెద్దల సమక్షంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో కళ్యాణం మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు, ఈ కార్యక్రమానికి చేగుంట ఉప సర్పంచుల ఫోరంఅధ్యక్షులు మహమ్మద్ రఫీ పాల్గొని తన వంత సాయ సాకారం అందిస్తానని,వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు



సికె న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:
గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా
ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు.
ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య తీవ్రతను బట్టి తక్షణమే స్పందించాలని కలెక్టర్ సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సంబంధిత సమస్యలతో పాటు ఇతర అంశాలపై తమ దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్ ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాసు హనుమంతు నాయుడు గారి ఆధ్వర్యంలో ఘనంగా ఆర్ఎస్పి సార్ జన్మదిన వేడుకలు....

కేక్ కట్ చేసి,జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు క్యాంపు కార్యాలయంలో రిటైర్డ్ ఐపీఎస్,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,డా.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ సార్ జన్మదిన వేడుకలు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.... ఈ సందర్భంగా,పార్టీ శ్రేణులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు కేక్ కట్ చేసి, ఆర్ఎస్పి సార్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.....
ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, అల్లపాడు ప్రతాప్, సోమశేఖర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు,చక్రిధర్ రెడ్డి,బీచుపల్లి,లక్ష్మీకాంత్ రెడ్డి,జాంపల్లి భరత్ సింహారెడ్డి,తిరుమలేష్,శేఖర్ నాయుడు,మున్నూరు వీరా రెడ్డి,గాజుల కృష్ణారెడ్డి,వెంకటేష్ యాదవ్,రఘు నాయుడు,ప్రభాకర్,గోవర్ధన్,జగదీష్, వీరేష్,స్వామి, ప్రహ్లాద్,జయరాముడు,గోపి, లక్ష్మణ, రంగస్వామి, తిమ్మప్ప, వీరేష్, రామాంజనేయులు, నరసింహులు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

ఆదిలాబాద్ అడవి అందాలు.. సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటేలా వీడియో గీతం



'తల్లి నా ఆదిలాబాద్.. అడవి తల్లి జిల్లా' పాటను ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షి షా

సికె.న్యూస్. ఆదిలాబాద్:ఆదిలాబాద్ జిల్లా ప్రకృతి అందాలు, అటవీ సంపద, ఆధ్యాత్మిక క్షేత్రాలు, సంస్కృతి సంప్రదాయాలు, స్థానిక కళాకారుల ప్రతిభను ప్రతిబింబించేలా రూపొందించిన 'తల్లి నా ఆదిలాబాద్.. అడవి తల్లి జిల్లా' వీడియో గీతాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించి, తిలకించారు.
జిల్లా కళాకారులు, తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారులు సంయుక్తంగా రూపొందించిన ఈ వీడియో గీతం ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేకతను, ప్రకృతి రమణీయతను, అటవీ వైభవాన్ని ప్రజలకు పరిచయం చేసేలా ఉందని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లా ప్రకృతి సౌందర్యానికి, అపారమైన అటవీ సంపదకు, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలకు, విభిన్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లాలోని సహజ వనరులు, పర్యాటక ప్రదేశాలు, స్థానిక కళలు, సంస్కృతి వైభవాన్ని వీడియో గీతం రూపంలో ప్రజలకు పరిచయం చేయడం అభినందనీయమన్నారు. కళలు, సాహిత్యం, సంగీతం ద్వారా ఒక ప్రాంతం యొక్క చరిత్ర, సంస్కృతి, ప్రత్యేకతలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. స్థానిక కళాకారులు తమలోని సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీస్తూ ఆదిలాబాద్ జిల్లా ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా ప్రకృతి అందాలు, అడవుల ప్రాధాన్యత, సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే ఇటువంటి సృజనాత్మక ప్రయత్నాలకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.
వీడియో గీతం రూపకల్పనలో భాగస్వాములైన కళాకారులందరినీ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.
అనంతరం జిల్లా కళాకారులు కలెక్టర్ రాజర్షి షాను ఘనంగా సత్కరించగా, కలెక్టర్ సైతం కళాకారులను అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డిఆర్ఓ స్రవంతి, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, కళాకారులు దత్తు, రవి, వెంకట్రావు, గోవింద్, శంకర్, రాజలింగు, మురళి, ఆశిష్, నర్సమ్మ, మోహన్ నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.వంకాయలపాటి సీతయ్య మనవడు, బీఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ -- సుజాత దంపతుల కుమారుడు మోహన్ కృష్ణ వివాహం తూర్పుగోదావరి జిల్లా కొమ్మూరు గ్రామానికి చెందిన బొర్రా అంజనేయులు -- కవిత దంపతుల కుమార్తె లాస్యతో ఆదివారం రాత్రి కొమ్మూరులో వైభవంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు, గ్రామ పెద్దలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, నాగులవంచ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్,చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ మల్లేశ్వరి, రిటైర్డ్ గెజిటేడ్ ప్రధానోపాధ్యాయులు
అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు ఆలస్యం రవి,సిలివేరు సైదులు, తోటకూరి వెంకటనరసయ్య,సామినేని బాబురావు,కొలేటి పెద్ద బ్రహ్మం, చిన్న బ్రహ్మం, అంబటి సైదేశ్వరరావు, అంబటి సత్య నారాయణ,తోటకూరి చిన్న,తన్నీరు చిన్న అబ్బాయి, గుడిపూడి మాధవరావు, నెల్లూరి రమేష్, వంకాయలపాటి రమణ, తన్నీరు రామకృష్ణ, గునుగుంట్ల సత్యనారాయణరెడ్డి, , కన్నీటి శ్రీనివాసరావు, తటుకూరి చిన్న, కొల్లి బాబు, వేముల శ్రీనివాసరావు, మండేపూడి మదన్, కిలారి నరసింహారావు, యల్లంపల్లి సతీష్, పరిగెల లక్ష్మీనారాయణ, ఐనాల నాగేశ్వరరావు, గోవిందరావు, శీలం స్వామి, రావులపెంట శ్రీను, పడిశాల కేశవరావు, రవి, యెనిశెట్టి రాజేశ్వరరావు, వెచ్చ మంగయ్య, సీనియర్ రిపోర్టర్ నన్నాక అప్పారావు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ద

ఇచ్ఛోడలో కొనసాగుతున్న రోడ్డు పనులను పరిశీలించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు

సెంట్రల్ లైటింగ్ తో ఇచ్ఛోడ పట్టణ రోడ్డు నిర్మాణం



సికె.న్యూస్. ఇ.చ్ఛోడాఇచ్ఛోడ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పనులు కొనసాగుతుండగా ఈరోజు డివైడర్ పనులను గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ... ఇచ్ఛోడ పట్టణ రోడ్డుతో పాటు అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు సైతం పూర్తిచేస్తున్నామన్నారు. అన్ని సౌకర్యాలతో సెంట్రల్ లైటింగ్ తో అద్భుతమైన కళగా ఇచ్ఛోడను తీర్చిదిద్దుతామని తెలిపారు. పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమం

ముఖ్య అతిథిగా నూతన జడ్పిటిసి మండవ శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ రామాంజగౌడ్



గరిడేపల్లి. సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండల పరిధిలో ఉన్న రాయిని గూడెం గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మండలం జడ్పిటిసి మండవ శ్రీనివాస్ గౌడ్ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది
రాయని గూడెం గ్రామంలో అయ్యప్ప స్వాములు శబరిమల యాత్ర స్వాములు భక్తి శ్రద్ధలతో నియమని ఇష్టాలను పాటిస్తూ ఇరుముడి కట్టుకొని పవిత్రమైన శబరిమల యాత్రకు బయలుదేరుతున్నారు
మణికంఠుని నామ స్మరణతో గురుస్వాములు ఆశీస్సులతో స్వామివారి దివ్య కృపతో చేపట్టిన ఈ పవిత్ర యాత్ర విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం
అయ్యప్ప స్వాములు అందరికీ ఎలాంటి ఆటంకాలు లేకుండా సుఖశాంతులతో దిగ్విజయంగ పూర్తి చేసుకొని క్షేమంగా తిరిగి రావాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాము అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటూ స్వామియే శరణమయ్యప్ప
ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి లకు ఇరుముడి కట్టే గురు స్వామి దుబాయ్ శ్రీను స్వామి గుండు వీరబాబు స్వామి గుండు వెంకన్న స్వామి గుండు శ్రీను స్వామి అప్పారావు స్వామి అంజయ్య స్వామి రాంబాబు స్వామి విజయ భాస్కర్ వినయ్ వీరాంజి నరేష్ స్వామి శ్రీధర్ స్వామి నవీన్ స్వామి ఎల్లయ్య స్వామి ఉపేంద్ర స్వామి మహేష్ స్వామి నాగరాజు స్వామి శివ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు

నాగులవంచ శివాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నవంబర్ 23
నాగులవంచ గ్రామంలోని శ్రీ శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయానికి చేరుకున్న భక్తులు పరమశివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.
ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి పూజలు సమర్పించి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. భక్తితో స్వామివారిని కొలిస్తే ఆ భోళాశంకరుడు కోరిన కోరికలు నెరవేరుస్తాడనే విశ్వాసంతో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు.
నాగులవంచతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు ఆలయానికి చేరుకుని పరమశివుడిని దర్శించుకున్నారు. భక్తుల రాకతో శివాలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామానికి చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

గూడు లేని గ్రామానికి భూమి దానం.. తండ్రి పేరును చిరస్థాయిగా నిలిపేలా మల్లేశ్వరరావు దాతృత్వం!

- గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 2.5 కుంటల భూమి విరాళం.. గ్రామ ప్రజల హర్షం



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామానికి గ్రామ పంచాయతీ భవనం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామస్తులు తమ సమస్యలపై అర్జీలు సమర్పించడానికి, అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు సమావేశాలు నిర్వహించడానికి, గ్రామ పాలనకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడానికి సరైన వసతి లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది.
ఈ సమస్యను సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ సహకారంతో గ్రామ సర్పంచ్ మడిపల్లి అంబికా రామ్ ప్రసాద్ గారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి లిమల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేశారు.
అయితే భవన నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ, నిర్మాణానికి అనువైన స్థలం లేకపోవడం మరో సమస్యగా మారింది. ఎలాగైనా గ్రామానికి పంచాయతీ భవనాన్ని నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్న మడిపల్లి భాస్కర్ గౌడ్ అభివృద్ధి ఆకాంక్షను గుర్తించిన గ్రామ వార్డు సభ్యుడు మడిపల్లి మల్లేశ్వరరావు గారు గ్రామ అభివృద్ధిలో తన వంతు భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకున్నారు.
తన తండ్రి దివంగత మడిపల్లి పెద్ద వెంకటేశ్వర్లు పేరు తాను పుట్టి పెరిగిన గ్రామంలో చిరస్థాయిగా నిలిచిపోవాలనే గొప్ప ఆలోచనతో, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం 2.5 కుంటల భూమిని దానం చేసేందుకు ముందుకొచ్చారు. గ్రామ పెద్దల సమక్షంలో తన అంగీకార పత్రాన్ని సర్పంచ్ మడిపల్లి అంబికా రామ్ ప్రసాద్ కి అందజేశారు.
తండ్రిపై ఉన్న మమకారాన్ని, పుట్టిన ఊరిపై ఉన్న అభిమానాన్ని, గ్రామ అభివృద్ధిపై ఉన్న బాధ్యతను చాటుకున్న మడిపల్లి నాగ మల్లేశ్వరరావు ఔదార్యాన్ని చూసి గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.
గత 30 సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మడిపల్లి నాగ మల్లేశ్వరరావు , తన అన్నయ్య మడిపల్లి భాస్కర్ గౌడ్ అభివృద్ధి ప్రస్థానానికి అండగా నిలుస్తూ గ్రామ సంక్షేమంలో భాగస్వామి కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ప్రజాప్రతినిధుల అభివృద్ధి సంకల్పం.. మరోవైపు గ్రామస్తుల సహకారం.. వెరసి రేపల్లెవాడ గ్రామానికి సొంత పంచాయతీ భవనం కల సాకారం కానుంది. భూమి దానంతో తన తండ్రి జ్ఞాపకాలను గ్రామ చరిత్రలో నిలిపేలా మడిపల్లి నాగ మల్లేశ్వరరావు ఆదర్శంగా నిలిచారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి,



సీ కే న్యూస్ చేగుంట :చేగుంట: మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీఓ చిన్న రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను అధికారులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే దిశగా కార్యక్రమం కొనసాగించారు. ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు.

పెళ్లిరోజు సందర్భంగా బడి పిల్లలకు పండ్ల పంపిణీ,



సీ కే న్యూస్ చేగుంట /చేగుంట మండలం కర్నాల్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం కర్నాల్ పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్ – జ్యోతి దంపతుల పెళ్లిరోజు వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ ఏర్పాటు చేశారు; అరటిపండుతో కూడిన పోషకాహారాన్ని విద్యార్థులకు వడ్డించడంతో పాటు చదువుకునేందుకు పెన్నులను పంపిణీ చేశారు; ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ.. పెళ్లిరోజు వేడుకను బడి పిల్లల మధ్య జరుపుకుంటూ వారికి పౌష్టికాహారం, పెన్నులు అందించడం అభినందనీయమని, ఈ మంచి సంప్రదాయం ఇలాగే కొనసాగాలని అన్నారు; గ్రామ పెద్దలు, యువత రమేష్ దంపతులను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు; అలాగే రమేష్ అన్నగారైన కుమ్మరి నర్సింలు కూడా పాఠశాల శ్రేయోభిలాషిగా విద్యార్థుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు; ఉపాధ్యాయుడు బాలచందర్ మాట్లాడుతూ.. దాతల ప్రోత్సాహంతో విద్యార్థులు మరింత ఉత్సాహంగా చదువుకుంటారని తెలిపారు; అనంతరం రమేష్ – జ్యోతి దంపతులను ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుమ్మరి నర్సింలు, ఉపాధ్యాయులు బాలచందర్, సంపత్ కుమార్, వంట సిబ్బంది వెంకటమ్మ, విజయ, స్కావెంజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం





సికె న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి కొల్చారం:ఈరోజు మెదక్ రూరల్ సర్కిల్ సిఐ కృష్ణమూర్తి కుల్చారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినులకు పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.

సైబర్ క్రైమ్ :
ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, ఓటిపి మోసాలు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం గురించి వివరిస్తూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

డ్రగ్స్ :
మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై మరియు భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి వివరించి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని విద్యార్థినులకు సూచించారు.

ట్రాఫిక్ అవగాహన :
రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ప్రాముఖ్యత, రహదారిపై ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

సోషల్ మీడియా :
సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అపరిచితుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, ఆన్‌లైన్ వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బాల్య వివాహాల నిర్మూలన :
బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించారు. బాలికలు చదువుకు ప్రాధాన్యతనిస్తూ ఉన్నత విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు.

విద్య మరియు భవిష్యత్తు :
విద్యార్థినులు చదువుపై ఏకాగ్రత పెంచుకొని, ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించే విధానాలను వివరించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించడానికి కృషి చేయాలని ప్రోత్సహించారు.అలాగే విద్యార్థినులు తమ చదువులో లేదా వ్యక్తిగత జీవితంలో ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుల్చారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.మెదక్ పోలీస్ -- ప్రజల రక్షణ, సమాజ శ్రేయస్సు మా లక్ష్యం.

అర్హులైన చేనేత కార్మికులందరికీ చేయూత పెన్షన్స్ మంజూరు చేయాలి
తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నందు జరిగిన ప్రజావాణిలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు కలెక్టర్ కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన చేనేత కార్మికులందరికీ ఎటువంటి ఆంక్షలు లేకుండా చేయూత ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని
జోగులాంబ గద్వాల జిల్లా లో చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నారు. వయస్సు మీదపడటం, అనారోగ్య సమస్యలు, ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం వంటి కారణాలతో చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ఈ నేపథ్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత ఆసరా పెన్షన్ పథకం ద్వారా అర్హులైన చేనేత కార్మికులందరికీ ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందనారు కావున మా ప్రధాన డిమాండ్లను మీ దృష్టికి తీసుకువస్తున్నామనారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కి అందజేయడం జరిగింది

ప్రధాన డిమాండ్లు:
1. అర్హులైన చేనేత కార్మికులందరికీ చేయూత ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి.
2. జియో ట్యాగింగ్ నిబంధనల కారణంగా అర్హులైన చేనేత కార్మికులకు అన్యాయం జరగకుండా చూడాలి.
3. అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి ఎటువంటి అనవసర ఆంక్షలు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలి.
4. భార్యకు పెన్షన్ ఉంటే భర్తకు ఇవ్వకూడదు, భర్తకు ఉంటే భార్యకు ఇవ్వకూడదు అనే నిబంధనను తొలగించి, అర్హత కలిగిన భార్యాభర్తలిద్దరికీ పెన్షన్ మంజూరు చేయాలి.
5. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన చేనేత కార్మికుల దరఖాస్తులను పరిశీలించి వెంటనే మంజూరు చేయాలి.చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మా డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చేనేత కార్మికులు పోతు వీరేష్ వీరన్న మేడం వెంకటేష్ గోరంట్ల రవి తదితరులు పాల్గొన్నారు

సత్యసాయిబాబా బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం

- జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి..
- సత్య సాయి స్కూల్ లో ఘనంగా శ్రీసత్యసాయిబాబా 101వ జన్మోత్సవ వేడుకలు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈ రోజు గద్వాల పట్టణంలోని సత్య సాయి స్కూల్ లో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 101వ జన్మోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ..
శ్రీ సత్యసాయిబాబా ప్రపంచ మానవాళికి అందించిన సేవ, ప్రేమ, శాంతి సందేశాలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. సత్యసాయిబాబా బోధనలు కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా ప్రతి మనిషి జీవన విధానానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు,బిజెపిఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, కౌన్సిలర్లు శాలన్న, చంద్ర శేఖర్,బిజెపి సీనియర్ నాయకుడు రజక నర్సింహ తదితరులు హాజరయ్యారు.

రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న బి. యస్. కేశవ్



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల్ నియోజకవర్గంలోని అనంత ఈవేంట్ హాల్ లో జరిగిన గట్టు వారి రిసెప్షన్ వేడుకలో బి.యస్ కేశవ్ పాల్గొన్నారు రిసెప్షన్ వేడుకలలో బి ఎస్ కేశవ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అక్షింతలు వేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో:- మున్సిపల్ కౌన్సిలర్స్ గువ్వల గోపాల్. టిఎన్ఆర్.జగదీష్. టి నరసింహ (సంపూర్ణ హోటల్) బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు చిత్తారికిరణ్. క్రాంతి. కేరామన్న.తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ మండలానికి రూ.30 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం

సి.కె. న్యూస్ -- వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు । నవంబర్ 22:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సుమారు రూ.30 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనారోగ్య సమస్యలతో వైద్య చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ నిధులు మంజూరయ్యాయి.
ఈ కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, వలిగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపాక జానకిరాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, ఉలిపే మల్లేశం, కాసుల వెంకటేశం, యమ్మ లక్ష్మన్న, ఐటిపాముల రవీంద్ర తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తొండలగోపవరంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం



మధిర నవంబర్ 23(సికె న్యూస్)మధిర మండలం తొండలగోపవరం గ్రామంలో సర్పంచ్ షేక్ ఖన్నంసాహెబ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన వీణా వెంకటేశ్వర్లు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్ మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి కుటుంబ యజమాని పేరుతో రూ. 5 లక్షల జీవిత బీమా పొందే విధంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకాన్ని అందరూ నమోదు చేయించుకోవాలని కోరారు. అంతేకాకుండా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ దిశగా ముందుకు తీసుకువెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తొండల గోపవరం గ్రామ సెక్రెటరీ శ్రీనివాసరావు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్‌లి గ్రామ శాఖ అధ్యక్షులు సూర్యదేవర వెంకటేశ్వరరావు నరేడ్ల వెంకటరెడ్డి చేబ్రోలు కృష్ణ బొబ్బిళ్ళ వీర వెంకయ్య మేడేపల్లి భవాని శివకృష్ణ గ్రామ కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు నల్లమల బాబురావు నల్లమల రామ్మోహన్రావు, అంగన్వాడి కార్యకర్తలు నరెడ్ల నాగేంద్ర కర్నాటి రేణుక పింగళి నాగలక్ష్మి ఆశా కార్యకర్త వేల్పుల విజయ కాంగ్రెస్ నాయకులు ఫతేపూర్ సంగయ్య, షేక్ జాకీర్ హుస్సేన్, గొలమందల శీను, రాము, రాజు, డేవిడ్, లి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం,కాంగ్రెస్ నాయకులు



మధిర నవంబర్ 23(సికె న్యూస్)మధిర పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చెరుకూరు నాగార్జున, లక్ష్మి దంపతుల కుమార్తె త్రివేణి, నారాయణరావుల వివాహ మహోత్సవం ఘనంగా పట్టణంలోని శ్రీరస్తు కళ్యాణ వేదికలో జరిగింది. ఈ వివాహ వేడుకకు మధిర మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులు త్రివేణి, నారాయణరావులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పరస్పర ప్రేమానురాగాలతో నిండు నూరేళ్లు కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, కాంగ్రెస్ నాయకులు పాడిబండ్ల సత్యంబాబు, సూర్యదేవర కోటేశ్వరరావు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మధిర పట్టణంలో నవంబర్ 29న జరిగే దీక్ష దివస్ ను జయప్రదం చేయండి బి ఆర్ఎస్ పార్టీ



మధిర నవంబర్ 23(సికె న్యూస్) మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ దీక్ష చేపట్టిన నవంబర్ 29న బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ప్రతి మండలంలో దీక్ష దివస్ కార్యక్రమం జరుగుతుందని అదేవిధంగా మధిర లో దీక్ష దివస్ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన లింగాల కమల్ రాజు స్వరాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణ త్యాగానికి సిద్ధపడి దీక్ష చేపట్టిన రోజు నవంబర్ 29న మధిర పట్టణంలో ఉదయం 8:30 నిమిషములకు పార్టీ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహం మీదగా మెయిన్ రోడ్డు నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం దీక్షా కార్యక్రమం తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర జరుగుతుందని తెలియపరిచినారు

ఈ కార్యక్రమంలో మధిర పట్టణ మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

స్వామియే శరణమయ్యప్ప.. రాకేష్ అన్నను విజయతీరాలకు చేర్చు అయ్యప్పా!



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శబరిమలైకి పాదయాత్రగా పయనమైన అయ్యప్ప స్వాములు!

మండల కాలం పాటు అయ్యప్ప స్వామి దీక్షను ఆచరించి, నెత్తిన ఇరుముడి ధరించి, పవిత్ర శబరిమలై కొండను కాలినడకన అధిరోహిస్తూ తమ అభిమాన నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఈసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఘనవిజయం సాధించాలనిమనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ముందుకు సాగుతున్న మధిర నియోజకవర్గశీ చింతకాని మండలం ప్రొద్దుటూర్ గ్రామం కి చెందిన తూములూరి అరవింద్ స్వామి, పుచ్చకాయల విష్ణు స్వామి.

భక్తితో నిండిన హృదయాలు... నెత్తిన ఇరుముడి... చేతిలో కేసీఆర్ రాకేష్ అన్న కమల్ రాజ్ చిత్రాలతో కూడిన ఫ్లెక్సీ... అడుగడుగునా స్వామివారిని స్మరిస్తూ, తమ అభిమాన నాయకుడి విజయమే సంకల్పంగా శబరిగిరులకు సాగుతున్న ఈ పవిత్ర పాదయాత్ర నిజంగా అభినందనీయం!

ఇది కేవలం ఒక యాత్ర కాదు... ఒక నాయకుడిపై వారికున్న అపారమైన అభిమానం, ఆత్మీయత, నమ్మకానికి ప్రతీక. తమ భక్తిని, అభిమానాన్ని స్వామివారి సన్నిధికి చేర్చి రాకేష్ అన్న విజయాన్ని కోరుకుంటున్న ఈ అయ్యప్ప స్వాముల సంకల్పం గొప్పది.

మణికంఠుడి దివ్య ఆశీస్సులతో ఏనుగుల రాకేష్ రెడ్డి అన్న ఈసారి ఎమ్మెల్సీగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం! స్వామియే శరణమయ్యప్ప!

ఇల్లూరు గ్రామ పంచాయతీ చరిత్రకు ఘనమైన గుర్తింపు.. మాజీ సర్పంచ్‌లకు ఘన సన్మానం



1970లో ఏర్పాటైన ఇల్లూరు గ్రామ పంచాయతీ ప్రస్థానంలో మరో ప్రత్యేక ఘట్టం ఆవిష్కృతమైంది.

1970లో గ్రామ పంచాయతీ ఏర్పాటు అయినప్పటి నుంచి నేటి వరకు ప్రస్తుత సర్పంచ్‌తో కలిపి మొత్తం 9 మంది సర్పంచ్‌లుగా బాధ్యతలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే మంచి ఆలోచనతో, గ్రామ అభివృద్ధి దార్శనికుడిగా నిలిచిన శ్రీమతి రేణుకా చౌదరి ముఖ్య అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జవ్వాజి ఆనందరావు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ప్రస్తుత సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన సర్పంచ్‌ల ఫోటోలతో ప్రత్యేక ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేయడం జరిగింది.

అదేవిధంగా, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం స్థలాన్ని దానం చేసిన స్వర్గీయ శ్రీ జవ్వాజి జగన్నాధరావు మరియు వారి ధర్మపత్ని స్వర్గీయ జవ్వాజి యశోదాదేవి ఫోటోలను కూడా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. వారు నేడు మన మధ్య లేకపోయినా, గ్రామానికి చేసిన గొప్ప దానం మరియు అందించిన సహకారం ఎప్పటికీ గుర్తుండిపోయేలా వారి జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన గౌరవనీయ మాజీ సర్పంచ్‌లను సాదరంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేయడం జరిగింది. అదేవిధంగా, మరణించిన మాజీ సర్పంచ్‌ల కుటుంబ సభ్యులను ఆహ్వానించి ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఈ ఫోటో గ్యాలరీ ఏర్పాటు వెనుక ముఖ్య ఉద్దేశం మన ఇల్లూరు గ్రామ పంచాయతీ చరిత్రను ప్రతి ఒక్కరికీ తెలియజేయడం. గతంలో గ్రామానికి సేవలందించిన సర్పంచ్‌లను గౌరవించడం, గ్రామ పంచాయతీ కోసం స్థలాన్ని దానం చేసిన మహనీయుల సేవలను గుర్తుచేసుకోవడం మరియు రాబోయే తరాలకు గ్రామ చరిత్రను అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.గతాన్ని గౌరవిస్తూ.. చరిత్రను భద్రపరుస్తూ.. భవిష్యత్ తరాలకు మన గ్రామ ప్రస్థానాన్ని అందిస్తూ.. ఇల్లూరు గ్రామ పంచాయతీ చేపట్టిన ఈ కార్యక్రమం ఒక మంచి సంప్రదాయానికి నాంది పలికింది.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుమాజీ సర్పంచ్‌లు మరియు ప్రస్తుత సర్పంచ్:

జవ్వాజి మోహన్‌రావు, (కుటుంబ సభ్యులు పాల్గొన్నారు)కోట గోపయ్య, (కుటుంబ సభ్యులు పాల్గొన్నారు)

కోట ప్రమీల చేతారు నాగేశ్వరరావు, జవ్వాజి రంగారావు, కోట సుధారాణి, కోట రామారావు,చేకూరి ఆదిలక్ష్మి, ప్రస్తుత సర్పంచ్

ఇతర ప్రముఖులు.

జవ్వాజి ఆనందరావు, కోట వీరయ్య ,ఉప సర్పంచ్

వార్డు సభ్యులు,కట్ల సతీష్, -- పంచాయతీ కార్యదర్శి

గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులుగ్రామ పెద్దలు

అనంతరం నిర్వహించిన ఆత్మీయ విందులో ప్రస్తుత సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు, వారి కుటుంబ సభ్యులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని ఆత్మీయంగా గడిపారు.

ఇందిరమ్మ జీవిత బీమా.. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా



- ఆపద సమయంలో ఆదుకునే ఆపన్నహస్తం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం
- అర్హులైన ప్రతి కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో బీమా పథకం

షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 23: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కొత్తూరు మండలం వెంచర్ల గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యం అని పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ కొనియాడారూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు పేద ప్రజలకు చాలా ఉపయోగపడతాయని నిరుపేద కుటుంబాలకు ఐదు లక్షల బీమా రూపొందించబడిందని కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం రూ.5 లక్షల జీవిత బీమా సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన సమయంలో ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పేద కుటుంబాలకు భద్రత కల్పించడంతో పాటు, భవిష్యత్తుపై భరోసా, ఆత్మవిశ్వాసం కల్పించేందుకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వివరాలు అందించి బీమా పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు.కుటుంబ పెద్దకు ఆపద వచ్చినా కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలవడమే ఇందిరమ్మ జీవిత బీమా పథకం లక్ష్యం. అని గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామ సెక్రెటరీ గౌస్ ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి ఓ బి సి దామోదర్ వాడు సభ్యులు మామిడి భారతమ్మ రాములు గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పాతర్లపాడు గ్రామంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జన్మదిన వేడుకలు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 101 వ జన్మదినం సందర్భంగా చింతకాని మండలం పాతర్ల పాడు గ్రామంలో రామలింగేశ్వర స్వామి వారి సన్నిధిలో సత్యసాయి బాబా వారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి ముందుగా బాబా వారి చిత్రపటానికి పూలమాలలు వేసినారు అనంతరం ఆలయ పూజారి శ్రీహరి సీతారామశాస్త్రి బాబా వారి జన్మదిన కేకును కట్ చేసినారు అనంతరం భక్తులకు స్వీట్లు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు సాయి భక్తులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

బయ్యారం సర్పంచ్ ఒంటెద్దు పోకడలపై డీఆర్వోకు ఫిర్యాదు

మర్మకట్ల స్వర్ణాకర్ బీజేపీ ంఎ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి



మధిర నవంబర్ 23(సికె న్యూస్)బయ్యారం గ్రామ సర్పంచ్ ఒంటెద్దు పోకడలతో, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను కేవలం తన కుటుంబ సభ్యులకే మంజూరుచేయించుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి (గ్రీవెన్స్)లో డీఆర్వో (ణ=ూా) కి స్వర్ణాకర్ గ్రామ వార్డ్ మెంబెర్స్ మరియు గ్రామస్తులు తో కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.?ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు మాట్లాడుతూ.. గ్రామంలో నిజమైన నిరుపేదలకు, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందకుండా సర్పంచ్ అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తనకు, తన అన్నలకు, తన తల్లి పేరు మీద మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మరియు గేదెల వంటి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయించుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.?ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బయ్యారం గ్రామంలో మంజూరైన పథకాలపై విచారణ జరిపించాలని, అక్రమంగా పొందిన లబ్ధిని రద్దు చేసి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

యాదాద్రి జిల్లాలో ఐఏఎస్ అధికారి కె. సురేంద్ర మోహన్‌కు ఘన స్వాగతం.. సన్మానం

కిసాన్ దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 23.యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టకు కుటుంబ సమేతంగా దర్శనార్థం విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ, సహకార శాఖ ప్రభుత్వ కార్యదర్శి, ూూజ శ్రీ కె. సురేంద్ర మోహన్, ూూ గారికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రమణారెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఈ సందర్భంగా వీ×ఎ=ూా ఖీశీబఅఘ్ఱఅశీఅ అధ్యక్షులు నిమ్మల రామచంద్రయ్య, నోముల మాధవరెడ్డి, సుక్క స్వామి కలిసి రాచకొండ అటవీ ప్రాంతానికి ప్రత్యేకమైన సహజ సిద్ధమైన అటవీ తేనెను ఐఏఎస్ అధికారి కె. సురేంద్ర మోహన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహమ్మదాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో అమలవుతున్న నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (చీవీచీఖీ) కార్యక్రమంలో భాగంగా జ్రాలు, బయో రిసోర్స్ ఇన్‌పుట్ సెంటర్ల (దీ=జం) శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు.అదేవిధంగా ఈ నెల 23-12-2026న వీ×ఎ=ూా ఖీశీబఅఘ్ఱఅశీఅ ఫార్మ్‌లో నిర్వహించనున్న కిసాన్ దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని కోరారు. ఈ ఆహ్వానంపై కె. సురేంద్ర మోహన్, ూూ సానుకూలంగా స్పందించి సంతోషం వ్యక్తం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

కేశంపేట మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి -- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ నియోజకవర్గ కేశంపేట సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 23 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేశంపేట మండల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. కేశంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కరోనా సమయంలో ప్రపంచం మొత్తం అతలాకుతలమైనప్పటికీ ప్రజలంతా ఐక్యంగా నిలబడి మహమ్మారిని ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఎల్‌నినో ప్రభావాన్ని కూడా సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వచ్చే అవకాశాల నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలపై సమగ్రంగా చర్చించిన ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో ప్రస్తావించిన సమస్యల్లో దాదాపు 70 శాతం పరిష్కరించామని, మిగిలిన సమస్యలను కూడా త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇళ్లు, పింఛన్లు అందించడంలో నిర్లక్ష్యం జరిగిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అర్హులను గుర్తించి సంక్షేమ పథకాల ద్వారా ఆదుకుంటోందని తెలిపారు. గతంలో భూమి ఉన్న రైతులకు మాత్రమే రైతు బీమా వర్తించేదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి కుటుంబ యజమానికి ఎలాంటి ప్రీమియం లేకుండా రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయడం అభినందనీయమని అన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

ఈ సమావేశంలో పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ ఏడీ రమాదేవి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల ఆశాజ్యోతి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు

- స్వేరో ఉద్యమ స్ఫూర్తితో నిర్వహించిన వేడుకలు..
- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, స్వేరో నాయకులు





సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి : మాజీ ఐపీఎస్ అధికారి, బహుజన ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ 59వఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన తేదీ నవంబర్ 1967 నవంబర్ 23న జన్మించిన ఆయనకు 2026 నవంబర్ 23 నాటికి 59 ఏళ్లు పూర్తవుతాయి. ఈ జన్మదిన వేడుకలను చిన్నంబావి మండల కేంద్రంలో స్వేరో జిల్లా కమిటీ పేరుమల ప్రకాష్, మండల అధ్యక్షులు కేతపాగ మధు ఆధ్వర్యంలో మరియు కమిటీతో పాటు మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు మరియు సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి చిన్నంబావి మండల బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గజ్జె ఈదన్న యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జన్మదిన వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి మాట్లాడుతూ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తన పోలీస్ సేవలతో పాటు విద్యారంగంలోనూ విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శిగా పనిచేసి విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన విద్యావేత్త! డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ 1995 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. సుమారు 26 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించిన ఆయన 2021లో స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. అనంతరం సామాజిక న్యాయం, సమానత్వం, బహుజన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు.

ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు గజ్జె ఈదన్న యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శిగా దాదాపు పదేళ్లపాటు పనిచేసి, పేద విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, విద్యా నైపుణ్యాలు పెంపొందించేందుకు పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పెరమల ప్రకాష్ మాట్లాడుతూ స్వేరోస్ ఉద్యమం ద్వారా విద్య, ఆరోగ్యం, సామాజిక చైతన్యం, సమానత్వం వంటి అంశాలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించారు.

ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ ప్రజా సమస్యలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై తన గళాన్ని వినిపిస్తున్నారు. భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఈ జన్మదిన వేడుకల్లో చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, స్వేరో జిల్లా, మండల కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

గోపరాజుపల్లిలో బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లోకి గ్రామ శాఖ అధ్యక్షుడు

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పోలేపల్లి రమేష్.





సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 23. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపల్లి రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పోలేపల్లి రమేష్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

పారా క్రీడా ప్రతిభ గుర్తింపునకు దరఖాస్తుల ఆహ్వానం

ఈ నెల 28న వనపర్తిలో ఎంపిక కార్యక్రమం



సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా: వనపర్తి జిల్లాలో పారా క్రీడా ప్రతిభ గుర్తింపు కార్యక్రమానికి అర్హులైన దివ్యాంగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి తెలిపారు.దివ్యాంగుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్, ఆథ్లెటిక్ మెహతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారా స్పోర్ట్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన దివ్యాంగ క్రీడాకారులకు తగిన శిక్షణతో పాటు క్రీడా అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 12 సంవత్సరాలు పైబడిన అర్హులైన దివ్యాంగులు వనపర్తి జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న గూగుల్ ఫారం ద్వారా ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అర్హులైన దివ్యాంగ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలి



- ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలి
- నేరేడిగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

సికె.న్యూస్. నేరడిగొండ మండల పరిధిలో గంజాయి, గుడుంబా, మట్కా, మైనర్ డ్రైవింగ్, ఓపెన్ డ్రింకింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. సోమవారం సాయంత్రం నేరేడిగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ రికార్డులు, నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రతి సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలను సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని, రాత్రి గస్తీ సమయంలో ఫింగర్ ప్రింట్ పరికరాలను వినియోగించాలని తెలిపారు. డాబాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తరచూ తనిఖీలు నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

ఈ తనిఖీలో ఉట్నూర్ ఏఎస్పీ రిత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, నేరేడిగొండ ఎస్సై ఇమ్రాన్, నూతన శిక్షణా డీఎస్పీలు సామ సాత్విక, సిద్ధోజి రాణి, ఆర్. ఆదిత్య, నాతి యువిక మిత్ర తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాదు: జిల్లాలో వేసవి నాటికి ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ పనులు, మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మతులు, బోర్ల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, నీటి సంరక్షణ తదితర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షిస్తూ, పట్టణానికి అవసరమైన 6 ఎంఎల్‌డీ తాగునీటిని ఫిబ్రవరి, మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురావాలని, మిషన్ భగీరథ సంపులు, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో పంపుసెట్ల మరమ్మతులు, కొత్త మోటార్ల ఏర్పాటులో ఒక్క రోజు కూడా జాప్యం చేయకూడదని, చిన్నపాటి మరమ్మతులను డీపీఓ, ఎంపీడీఓల సమన్వయంతో గ్రామ పంచాయతీల ద్వారానే పూర్తి చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా గ్రిడ్, ఇంట్రా పరిధిలో అవసరమైన అన్ని తాగునీటి పనులపై సమగ్ర ప్రతిపాదనలను రెండు, మూడు రోజుల్లోగా అందజేయాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో పైప్‌లైన్ల ఏర్పాటుకు అటవీ అనుమతుల కోసం దరఖాస్తు చేయాలని, కాలువల నుంచి రాత్రివేళ అక్రమంగా నీటిని తోడే ఆయిల్ ఇంజిన్లను జప్తు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. నాలాల వద్ద ఆక్రమణలు తొలగించిన తర్వాతే రక్షణ గోడలు నిర్మించాలని ఆదేశించారు. విద్యుత్ పెండింగ్ దరఖాస్తులు, మూడో వైరు పనులను వేగవంతం చేసి, పగటిపూట వీధిలైట్లు వెలగకుండా పర్యవేక్షించాలన్నారు. నీటి సంరక్షణలో భాగంగా పశువుల నీటి తొట్టెలు, ఇంకుడు గుంతలు, రీఛార్జ్ పిట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పట్టణంలో నీటి వృథాను అరికట్టాలని సూచించారు. రైతుల్లో పంట మార్పిడిని ప్రోత్సహించాలని, గ్రామాల్లో పశువైద్య టీకాల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, ఇన్‌ఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్, మిషన్ భగీరథ ఈఈ చంద్రమోహన్, భూగర్భజల శాఖ ఏడీ సతీష్ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామారావు, డీపీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇరిగేషన్ ఈఈ, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంచనపల్లి గ్రామ అభివృద్ధికి రూ.1,00,116 విరాళం

- శ్రీ పుణ్యలింగేశ్వర స్వామి క్షేత్రం శంకర్ గురుజీ చేతుల మీదుగా అభివృద్ధి ట్రస్టు చైర్మన్ జక్క సుధాకర్ రెడ్డికి చెక్కు అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతిని బాలరాజు నవంబర్ 23. వలిగొండ మండల పరిధిలో ఉన్న కంచనపల్లి గ్రామ అభివృద్ధికి శ్రీ పుణ్యలింగేశ్వర స్వామి క్షేత్రానికి చెందిన శంకర్ గురుజీ చౌటుప్పల్ రూ.1,00,116 (ఒక లక్ష నూట పదహారు రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ మేరకు కంచనపల్లి విలేజ్ డెవలప్‌మెంట్ ట్రస్టు చైర్మన్ జక్క సుధాకర్ రెడ్డికి చెక్కును అందజేశారు.అనంతరం జక్క సుధాకర్ రెడ్డి గ్రామస్తుల తరఫున శంకర్ గురుజీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు మహిళలు కూడా హాజరై, ప్రతి నెల గ్రామ అభివృద్ధి కోసం తమ వంతుగా కొంత మొత్తాన్ని విరాళంగా అందిస్తామని ప్రకటించారు. మహిళల చొరవను అభినందించిన ట్రస్టు చైర్మన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గ్రామ అభివృద్ధి కోసం అందిన ప్రతి రూపాయిని పారదర్శకంగా, గ్రామ ప్రగతికి మాత్రమే ఖర్చు చేస్తానని చైర్మన్ జక్క సుధాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి గంగారం రమేష్, ఉపాధ్యక్షులు పల్లపు నాగరాజు, ప్రధాన కార్యదర్శి జక్క జంగారెడ్డి, సహాయ కార్యదర్శి వడ్లకొండ నర్సింహ, గౌరవ అధ్యక్షులు కొమిరెల్లి బాలకృష్ణ రెడ్డి, జక్క శంకర్ రెడ్డి, జక్క నర్సిరెడ్డి, దేగల పాండరి, మోర వెంకట్ రెడ్డి, రఘుపతి రెడ్డి, కొలను జంగారెడ్డి, రావి ముకుందారెడ్డి, పైళ్ల వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్, జంగయ్య, మాజీ సర్పంచ్ కొమిరెల్లి రమ, దేగల శోభ, జక్క సువర్ణ, వరమ్మ, లలిత, ఈశ్వరమ్మ, యాదమ్మ, బాలమణి, ధనమ్మ, సువర్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో థాయ్ సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.

థాయ్ లాండ్ అంబాసిడర్ చవనార్ట్ థాంగసుమ్ ఫంట్‌ను కోరిన మంత్రి లోకేష్.





విశాఖపట్నం, సికె న్యూస్ ప్రతినిధి నవంబర్ 23: భారతదేశం లోని థాయ్ లాండ్ రాయబారి చవనార్ట్ థాంగసుమ్ ఫంట్ తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ నోవాటెల్ హోటల్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏపీలో బుద్ధిస్ట్ హెరిటేజ్, ఎయిర్ కనెక్టివిటీ, టూరిజం అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు. బీహార్ లోని బోధ్‌గయ తరహాలో థాయ్ బౌద్ధ సన్యాసులు, యాత్రికుల కోసం ప్రత్యేక బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలి. అమరావతి లోని మహాచైత్య స్థూపాన్ని ప్రధాన కేంద్రంగా చేసుకుని నాగార్జునకొండ, తొట్లకొండ, బావికొండ ప్రాంతాలను ఈ సర్క్యూట్‌లో చేర్చాలి. రాజధాని అమరావతి ప్రాంతంలో థాయ్ సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, థాయ్‌లాండ్ ప్రతిపాదించిన మ్యూజియంలు, సాంస్కృతిక సంస్థలతో అనుసంధానించాలని కోరారు. గుంటూరు లోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బౌద్ధ తత్వవేత్త ఆచార్య నాగార్జున పేరు మీద బౌద్ధ అధ్యయన కేంద్రం ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని థాయ్ లాండ్ యూనివర్సిటీలు, బౌద్ధ సంస్థలకు ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. విశాఖపట్నం-థాయ్‌లాండ్ మధ్య క్రూయిజ్ పర్యాటకం, తీరప్రాంత పర్యాటకాన్ని బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌తో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. విద్య, నైపుణ్యాభివృద్ధికి థాయ్‌లాండ్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (టిఐసిఏ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ఎస్డిసి) మధ్య సహకార వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. చవనార్ట్ థాంగసుమ్ ఫంట్ స్పందిస్తూ.. భారత్, థాయ్‌లాండ్ దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలుగా అవతరించాయి. ఆసియాన్ దేశాలతో భారత్ జరిపే మొత్తం వాణిజ్యంలో థాయ్‌లాండ్ వాటా 16.7 శాతంగా ఉందన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

నగర మేయర్ ముక్కా శ్రావణిని పరామర్శించిన మంత్రి లోకేష్.





విశాఖపట్నం సికె న్యూస్ ప్రతినిధి నవంబర్ 23: విశాఖపట్నం నగర మేయర్ ముక్కా శ్రావణి, కుటుంబ సభ్యులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం పరామర్శించారు. ఆమె తండ్రి, టీడీపీ నేత ముక్కా ముత్యాల నాయుడు శుక్రవారం మృతిచెందారు. ఈ నేపథ్యంలో విశాఖ లోని ఆమె నివాసానికి వెళ్లిన మంత్రి లోకేష్.. ముక్కా శ్రావణి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముత్యాల నాయుడు చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. కార్పోరేటర్ గా, టీడీపీ నేతగా, విశాఖ జిల్లా పార్టీ బీసీ విభాగం ఉపాధ్యక్షుడిగా ముత్యాల నాయుడు ప్రజలకు, పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని చెప్పారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి లోకేష్ వెంట ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడె పట్టాభిరాం, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గండి బాబ్జి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

మంత్రి పొంగులేటి చొరవతో గోళ్లపాడుకు కొత్త సొసైటీ..

- రైతులకు మరింత చేరువలో సేవలు!
- వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు జీవో విడుదలపై గ్రామస్తుల హర్షం..
- క్యాంపు కార్యాలయంలో కృతజ్ఞతలు



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం: రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడులో నూతన వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీంతో గ్రామ రైతుల చిరకాల ఆకాంక్ష నెరవేరడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం ఆధ్వర్యంలో గోళ్లపాడు గ్రామస్తులు ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకుని... క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి, మిఠాయిలు పంపిణీ చేశారు. సొసైటీ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపాల్సిందిగా కోరారు.గతంలో ఏదులాపురం పరిధిలోని సొసైటీ ద్వారానే రైతులు సేవలు పొందేవారని, ఇప్పుడు ఖమ్మం రూరల్ మండల రైతులకు మరింత చేరువగా గోళ్లపాడులోనే నూతన సొసైటీ ఏర్పాటు కావడం సంతోషంగా ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తుంబూరు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నూతన సొసైటీకి పీఏసీఎస్ కమిటీ ఏర్పాటు చేస్తామని, రైతుల అభ్యున్నతికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో..: మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, ఎల్లారెడ్డి, చంద్రారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రుద్ర ఉపేందర్, నాయకులు తేజావత్ పంతులు, మాధవరెడ్డి, తొండల రవి, సింగిరెడ్డి బోసురెడ్డి, కృష్ణమూర్తి, కొప్పుల వెంకటేశ్వర్లు, తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు, గడ్డమీద ఉపేందర్, బొందల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి మంది నిరుద్యోగులకు 'పొంగులేటి శీనన్న యువనేస్తం'



- పోలీసు ఉద్యోగాల సాధనకు పీఎస్ఆర్ ట్రస్ట్ చేయూత
- ఒక్కొక్కరికీ 16 పుస్తకాలతో కూడిన పోటీ పరీక్షల కిట్లు పంపిణీ
- ఉద్యోగాలు సాధించి శీనన్న రుణం తీర్చుకుంటామన్న అభ్యర్థులు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం: నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ.. పోలీసు ఉద్యోగాల సాధనే లక్ష్యంగా వారికి అవసరమైన శిక్షణ, అధ్యయన సామగ్రిని అందించేందుకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పొంగులేటి స్వరాజ్యం -- రాఘవ రెడ్డి (పీఎస్ఆర్) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉచిత శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న వెయ్యి మందికి పైగా అభ్యర్థులకు 'పొంగులేటి శీనన్న యువనేస్తం' పేరిట పోటీ పరీక్షల పుస్తకాల కిట్లను పంపిణీ చేశారు.
సోమవారం సాయంత్రం ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. రైట్ ఛాయిస్ అకాడమీ ఛైర్మన్ మెండెం కిరణ్‌కుమార్, ఏదులాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకబత్తిని అనిత అభ్యర్థులకు ఈ కిట్లను అందజేశారు. ఒక్కో కిట్‌లో 16 రకాల పుస్తకాలను పొందుపరిచారు.
ఈ సందర్భంగా తుంబూరు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ..: పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే అవకాశం కల్పించాలన్న సంకల్పంతో మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. అందుకోసం ఖర్చుకు వెరవకుండా ఉచిత కోచింగ్‌తో పాటు అవసరమైన పుస్తకాలను సైతం అందిస్తున్నారని పేర్కొన్నారు. అభ్యర్థులు కష్టపడి చదివి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని చేరుకోవాలని.. తల్లిదండ్రుల ఆశలను, శీనన్న ఆకాంక్షలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగమే లక్ష్యం.. శీనన్నకు కృతజ్ఞత

తమకు ఉచిత శిక్షణ అందించడంతో పాటు విలువైన పుస్తకాల కిట్లను కూడా అందిస్తున్న మంత్రి పొంగులేటికి అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. శీనన్న తమకు కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి పోలీసు ఉద్యోగాలు సాధిస్తామని, ఆయన నమ్మకాన్ని నిలబెట్టి రుణం తీర్చుకుంటామని పలువురు అభ్యర్థులు పేర్కొన్నారు.

కిట్‌లోని 16 పుస్తకాలివే..

తెలంగాణ చరిత్ర, భారతదేశ చరిత్ర, జనరల్ నాలెడ్జ్, ఇండియన్ పాలిటీ, తెలంగాణ అంశాలు, బయాలజీ, కరెంట్ అఫైర్స్, ఇండియన్ ఎకానమీ, ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్ వర్క్‌బుక్, ఫిజికల్ సైన్సెస్, రీజనింగ్, అర్థమెటిక్ వర్క్‌బుక్, ఇండియన్ జాగ్రఫీ, అర్థమెటిక్, తెలంగాణ సంస్కృతి--ఉద్యమ చరిత్ర పుస్తకాలను కిట్‌లో అందించారు. ఈ కార్యక్రమంలో.. పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ రిసెప్షన్లకు హాజరైన మాజీ ఎంపీ నామ



సికె న్యూస్ ప్రతినిధి :ఖమ్మం నగరంలో సోమవారం ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్లకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరైనారు. గుట్టల బజార్‌కు చెందిన రావూరి శ్రీనివాసరావు--అరుణ దంపతుల కుమారుడు అఖిల్ వివాహం కామారెడ్డి జిల్లా వాస్తవ్యులు యరమటి వెంకట్‌రావు--అనంతలక్ష్మి దంపతుల కుమార్తె సుమతో శనివారం జరగగా, ఖమ్మం జూబ్లీ పూరలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం వివాహ రిసెప్షన్ నిర్వహించారు. అలాగే మోతీనగర్‌కు చెందిన నెల్లూరి రమేష్--లీల దంపతుల కుమారుడు డాక్టర్ కృష్ణసాయి వివాహం గుంటూరు పట్టణానికి చెందిన గొరిజాల సాంబశివరావు--పద్మజ దంపతుల కుమార్తె డాక్టర్ శ్వేతాంజలితో శనివారం గుంటూరులో జరగగా, ఖమ్మం వెలుగుమట్ల సమీపంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం రాత్రి రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ రెండు వేడుకల్లో పాల్గొన్న నామ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో పాటు పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొద్దేటి మాధవరావు, బోజెడ్ల రామ్మోహన్ రావు, వాకదాని కోటేశ్వరరావు, తాళ్లూరి శ్రీనివాసరావు,కొడగంటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా పెనుకొండ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం.

ఎక్స్ అఫీషియో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి సవిత.

బాధ్యతాయుతంగా పనిచేస్తూ పెనుకొండ పట్టణ ప్రఖ్యాతిని మరింత పెంచాలి మంత్రి సవిత.

పెనుకొండ, సికె న్యూస్ ప్రతినిధి నవంబర్ 23: శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా తొలుత పెనుకొండ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో మంత్రి సవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ భారీ ర్యాలీగా చేరుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ఆనందరావు ఆధ్వర్యంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సవిత ఎక్స్ అఫీషియో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన మున్సిపల్ చైర్మన్‌గా త్రివేంద్ర మూర్తి, వైస్ చైర్మన్‌గా షేక్ షౌకత్ అలీతో పాటు నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లతో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. ప్రజలు మన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. పెనుకొండ పట్టణానికి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక ప్రఖ్యాతిని మరింత పెంచేలా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి సవిత నూతన పాలకవర్గానికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సగర్ కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.